నేడు 100 పడకల ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని ఈనెల 7వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నారని ఆసుపత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు వెంకట గౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ చాముండి సుధా పాల్గొంటారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

జీడీ నెల్లూరులో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జెసి, జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-నగరి: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, నగరినియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరి ఆర్డీఓ కార్యాలయం సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, నగరి ఆర్డీఓ వెంకట్రామిరెడ్డిలతో కలసి నగరి నియోజకవర్గంలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు - 2024లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్‌బ్యాలెట్, లా అండ్ ఆర్డర్స్, యం.సి.సి, ఎలక్షన్స్ వ్యయం, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్స్, రవాణా, పోలింగ్, వివిధ రకాల మేనేజ్మెంట్ టీమ్స్ లోని అధికారులు ఎలక్షన్స్‌లో నిర్వహించవలసిన బాధ్యతలపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నదా లేదాని ఏఈఆర్‌ఓలు నివేదికను జిల్లా ఎన్నికలు ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఇంకా ఏమైనా పోలింగ్ కేంద్రాలలో మరమ్మతులు చేయవలసి ఉంటే సర్వశిక్ష అభియాన్ నుండి నిధులతో పంచాయతీ రాజ్ ద్వారా పనులను చేయించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి మోడల్‌కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికలు పూర్తి అయినంతవరకు యంసిసి ఆములులో ఉంటుందన్నారు. ఎలక్షన్స్‌కు సంబంధించి హ్యాండ్‌బుక్స్ పూర్తిగా చదవడం వల్ల సులువుగా ఎలక్షన్స్ విధులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ మరియు ప్రవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న సమాచారాన్ని రాజకీయపార్టీల నాయకులకు తెలియజేయాలని అన్నారు. అనంతరం నగరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన ఈవియంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, రిసెప్షన్ సెంటర్ జెసి ఆర్‌డివోలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నిహాజకవర్గంలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న జడ్పీ హైస్కూలులో నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంలు రిసెప్షన్ సెంటర్‌ను జెసి పి.శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో కలసి పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

అక్రమంగా తొలగించిన అంగన్వాడీలు విధుల్లోకి..

సిఐటియు విజయం

చొరవ తీసుకున్న కలెక్టర్‌కి అభినందనలు: యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు



జాయినింగ్ లెటర్లు ఇస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- కుప్పం

కుప్పం ప్రాజెక్టులో నాలుగు నెలలకు ముందు అక్రమంగా తొలగించిన అంగన్వాడీలను విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆర్డర్ ప్రకారం కలెక్టర్ చొరవ తీసుకోవడంతో బుధవారం ప్రమీల, కవితలు సిఐటియు నాయకులు సమక్షంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ఆఫీసులో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి విధుల్లో చేరడం జరిగిందని తెలిపారు. న్యాయం ఎప్పుడైనా గెలుస్తుందని, అధికారులు కూడా అర్థం చేసుకొవాలన్నారు. ఇప్పటికైనా అధికార రాజకీయ పార్టీకి అండగా ఉంటూ వర్కర్లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని వారు కోరారు. అధికారులు ఇచ్చిన టెర్మినేషన్ కోర్టు సస్పెండ్ చేసి విధుల్లోకి తీసుకోవాలని ఆర్డర్స్ ఇచ్చినా ఐసిడిసి అధికారులు మాత్రం స్పందించకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని, అంతేకాకుండా మిగతా వాళ్ళందర్నీ మీకందరికీ అదే గతి పడుతుందని హెచ్చరించే ప్రయత్నాలు జిల్లాలో అన్ని ప్రాజెక్టులు అధికారులు చేశారని అన్నారు. అయితే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తొలగించిన అంగన్వాడీ వర్కర్లు ప్రమీల, కవితలను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ బుధవారం కుప్పం ఐసిడిఎస్ కార్యాలయానికి సిడిపిఓ రాకుండా సీనియర్ అసిస్టెంట్ దగ్గర జాయినింగ్ లెటర్లు తీసుకున్నారని, దీన్నిబట్టి ఇప్పటికీ కుప్పం ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారులు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. ఇలాంటి అధికారులపపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు సరళ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిబ్బంది నియామకం

రాజకీయ పార్టీ ల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపులకు అందిన క్లైమ్‌లను వారం లోపు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జేసి పి. శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, ఆర్డీఓ చిన్నయ్యలతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు, సెక్టోరియల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం పూర్తి అయ్యిందన్నారు. ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ అనంతరం ఈవిఎంలను భారీ భద్రత నడుమ ఉంచి కౌంటింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రారంభించిన నాటి నుంచి ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలని, ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ సరళిని పరిశీలించుటకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మీడియాలో వచ్చే ప్రకటనలు, సభలు, సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతి పొందాలన్నారు. డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో కంట్రోల్ రూమ్ చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ సెంటర్‌లకు దగ్గర గా ఉన్న నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఆయా నియోజకవర్గ కేంద్రంలోని రిసీవింగ్ సెంటర్‌లకు చేర్చి అక్కడి నుంచి తగిన భద్రతతో కౌంటింగ్ సెంటర్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అఖిలభారత కాంగ్రెస్ ప్రతినిధి లోకేష్, బిఎస్‌పి ప్రతినిధి భాస్కర్, బిజెపి ప్రతినిధులు అట్లూరి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ ప్రతినిధి ఉదయకుమార్, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి పాల్గొన్నారు.

జిల్లాలో పంట నష్టపోయిన

4,604 మంది రైతులకు రూ2.78 కోట్లు లబ్ది

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: జిల్లాలో ఖరీఫ్ 2023 వర్షాభావం- డిసెంబర్ మిచాంగ్ తుపాను పంట నష్టపరిహారం కింద 4,604 మంది రైతులకు రూ.2.78కోట్లు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. ఖరీఫ్ 2023 వర్షాభావ పరిస్థితులు, మిచాంగ్ తుపాను ద్వారా జరిగిన పంట నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాలకు నేరుగా జమచేసే కార్యక్రమాన్ని బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు (జీడి నెల్లూరు) ఎంపిడిఓ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్‌పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, తదితరులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న ఇన్పుట్ సబ్సిడీ ద్వారా జిల్లాలో ఖరీఫ్ 2023లో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన 3,296 మంది రైతుల 1,184 హెక్టార్లకు రూ.2 కోట్లు, డిసెంబర్ 2023లో సంభవించిన మిచాంగ్ తుపాను-2023 కారణంగా వ్యవసాయ పంట నష్టపోయిన 1,128 మంది రైతుల 420 హెక్టార్లకు రూ.71 లక్షలు, ఉద్యాన పంట నష్టపోయిన 180 రైతుల 32 హెక్టార్లకు రూ.5.6 లక్షలు మొత్తం 1,308 మంది రైతుల 452 హెక్టార్లకు రూ.76.95 లక్షలు మొత్తం 4,604 మంది రైతులకు సంబంధించి 1,636 హెక్టార్లలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా రూ.2.78 కోట్లు ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. జిల్లాలో 2019-20 నుండి ఇప్పటి వరకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా 42,668 మంది రైతులకు రూ.19.62 కోట్లు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వెంకటరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు బలరామిరెడ్డి, వ్యవసాయ ఉద్యానవన శాఖల మండల స్థాయి అధికారులు రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి

ఏఈఆర్వో, నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన అన్ని సౌకర్యాలు ఉండాలని ఏఈఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై బుధవారం సాయంత్రం వీడియో సమావేశం ద్వారా వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ర్యాంప్, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, నీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలన్నారు. సూపర్వైజర్ అధికారులు ప్రత్యక్ష పరిశీలన చేసి ఏఎఫ్ఎం సౌకర్యాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

వేగంగా ఎంఎస్ఎంఈ సర్వే..

నగరపాలక సంస్థ పరిధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) సర్వే వేగంగా పూర్తిచేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వేపై వార్డు అమినిటీ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వార్డు పరిధిలోని మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్‌తో పాటు వ్యాపార వాణిజ్య సంస్థలను సర్వే చేయాలన్నారు. వార్డు అమినిటీ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు సమన్వయంతో సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. సర్వే వేగంగా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు, ప్రజారోగ్య విభాగం అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆ పార్టీలో బలిజలకు ప్రాధాన్యత లేదు

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విలేకరుల సమావేశంలో రాజీనామాపత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైసిపి ప్రభుత్వంలో బలిజలకు ప్రాధాన్యత లేదని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అసహనాన్ని వ్యక్తం చేశారు. దాదాపు 5 సంవత్సరాలపాటు కష్టపడి పనిచేసిన తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు ఒక్క పనిని కూడా చేసుకోలేకపోయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూపాయి కూడా కేటాయించలేదన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం జగన్ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తెలిపారు. కాంట్రాక్టర్‌గా ఉన్న తన బిల్లులు కూడా రూ.77 కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టారన్నారు. రాజ్యసభ ఇస్తామని మాట తప్పడం బలిజలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి గురువారం జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

ఎవరున్నారని రావాలి..?

ఖాళీగా తహశీల్దార్ కార్యాలయం - సమస్యలతో వచ్చి వెనుదిరుగుతున్న రైతులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని వెదురుకుప్పం మండల తహశీల్దార్ కార్యాలంలో బుధవారం ఉదయం 10.25 గంటలు అవుతున్నా సిబ్బంది ఎవరూ విధులుకు హాజరు కాలేదు. దీంతో వివిధ సమస్యలపై ఉదయాన్నే తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులు ఆఫీసులో ఎవరూ లేరు... ఇక మేమెందుకు రావడం అంటూ వెనుదిరిగారు. తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు, ప్రజలు తహశీల్దార్ కార్యాలయాని ఉదయాన్నే వస్తున్నా.. అధికారులు తమ విధులుకు సకాలంలో హాజరు కాకపోవడంతో సమస్యలు పరిష్కారం కాకుండానే తిరిగి వెళ్లిపోతునానరు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎలుకల నివారణకు తక్షణ చర్యలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన
- కేజీబీవీని విజిట్ చేసిన జిల్లా అధికార బృందం
- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశం
- ఆహారంలో పురుగులు ఉంటున్నాయని కొత్త సమస్య తెరమీదకు..
- విలేకరుల వద్ద విద్యార్థుల మొర

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:

కేజీబీవీ పాఠశాలలో ఎలుకలు స్వైర విహారం చేస్తూ విద్యార్థులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. కాగా మంగళవారం పలువురు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అక్కడివారు విషయాన్ని 'ప్రజాశక్తి'దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం ఈ విషయంగా 'ఎలుక కొరకకే ప్లీజ్' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్వశిక్ష అభియాన్ జిల్లా ఉన్నతాధికారులు బుధవారం పాఠశాలను సందర్శించారు. ఎస్ఎస్ఏ అధికారులు అజయ్ కుమార్, వెంకటరమణ, ఎంఈఓ సాయిలీల బృందం అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. హాస్టల్ గదుల్లో ఎలుకలు సంచరిస్తూ కొరుకుతున్నట్లు విద్యార్థులు వారి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణ చర్యలుగా పాఠశాలలో బోన్లు ఏర్పాటు చేసి ఎలుకల నివారణకు దృష్టి సారించాలని అక్కడి ఎస్వో స్వరూపను ఆదేశించారు. కాగా పాఠశాల వెలుపల వ్యర్థాలు నిండిపోవడం, అపరిశుభ్రంగా ఉండడంతో ఎలుకలు వస్తున్నట్లు ఎస్ఓ స్వరూప వాళ్లకి వివరించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, పాఠశాల పై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.

అంకుల్.. మరి భోజనం సంగతేంటి..

"అంకుల్.. ఇక్కడ పెడుతున్న భోజనంలో పురుగులు ఉంటున్నాయ్.. కాస్త మంచి భోజనం పెట్టేలా మాట్లాడుతారా.." అంటూ విద్యార్థులు బుధవారం పాఠశాలకు వచ్చిన విలేకరులతో చాటుగా వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. భోజనం అస్సలు బాగుండటం లేదని, పురుగులు ఉండటానికి చూసి రోజు తినేప్పుడల్లా ఒకింత ఆందోళన పడుతున్నట్లు ఆ విద్యార్థులు వాపోయారు.

భయం భయంతో..

పురుగులు ఉన్న విషయాన్ని టీచర్లకు చెబితే.. ఏదోలా మాట దాటేసి అదే అన్నాన్ని పెడుతున్నట్లు విద్యార్థులు విలేకరులతో చెప్పారు. తాము చెప్పినట్లు తెలిస్తే ఇబ్బంది పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఆ విద్యార్థుల మాటలు విన్న స్థానిక విలేకరులు అక్కడికి వచ్చిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విలేకరులకు చెబితే సమస్య తీరుతుందని ఆ బాలికలు భావించి విషయాన్ని వెల్లపుచ్చటం అక్కడివారిని ఆశ్చర్యాన్ని గురిచేసింది.

ఊరు మారినా.. తీరు మారలా..

బైరెడ్డిపల్లి కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఓ, మరో అధికారిని గతంలో ఇరువురు ఎర్రావారిపాళ్యం మండలంలోనూ పని చేశారు. అక్కడా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించి హౌస్ విమర్శలు వారి సొంతం చేసుకున్నట్లు అందిన సమాచారం.

వలస కార్మికుల..దిక్కులేని చావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటికోసం కడుపు చేత పట్టుకుని పని కోసం వందల కిలోమీటర్లు దాటి వస్తున్న వలస కార్మికులకు పని ప్రదేశాల్లో కనీస భద్రత లేకుండా పోతోంది. వారు గాయపడ్డా..మృత్యువాత పడ్డా పట్టించుకునే నాథుడు కరువవుతున్నాడు. పని కోసం ఒరిస్సా, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లాంటి రాష్ట్రాలనుంచి వలస కార్మికులను అరువు తెచ్చుకుంటున్న కాంట్రాక్టర్లు వారికి కష్టమొస్తే గాలికి వదిలేస్తున్నారు. గాయపడ్డాకనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో వలస కార్మికులు యాచకులుగా మారిపోవాల్సి వస్తోంది. ఇలాంటి సంఘటనే ఇటీవల పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే...బీహార్ రాష్ట్రం మమకాడ్ గ్రామానికి చెందిన లక్ష్మణ్(58)ను పట్టణంలోని రాజీవ్ నగర్‌లో భవన నిర్మాణ పనులకు ఓ కాంట్రాక్టర్ ఒప్పించి రప్పించుకున్నాడు. లక్ష్మణ్ భవనం పైనుంచి కింద పడటంతో అతని వెన్నుముకకు తీవ్ర గాయమైంది. దీంతో ఆయన్ను కనీసం ఆసుపత్రిలో వైద్యం కూడా అందించకుండా రాజీవ్ నగర్‌లోని శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధాన రోడ్డు మార్గం పక్కన ఓ చెట్టుకింద వదిలి పెట్టి పోయారు. దీంతో లక్ష్మణ్‌కు సరైన వైద్యం అందక, నడిచే ఓపిక లేక చివరకు యాచకుడిగా మారిపోయాడు. రోడ్డుకిరువైపులా ఉండే దుకాణదారులు ఏమైనా పెడితేనే లక్ష్మణ్‌కు కడుపు నిండేది. లేకుంటే పస్తే. కనీసం ఆయన్ను బీహార్ నుంచి తీసుకొచ్చిన కాంట్రాక్టర్ ఎవరో కూడా లక్ష్మణ్‌కు తెలియని పరిస్థితి. ఆయనతో పాటు వచ్చిన వలస కూలీలు కూడా కాంట్రాక్టర్ ఒత్తిళ్లకు తలొగ్గి

తమకెందుకులే అని ఒంటరిగా వదిలి వెళ్లిన పరిస్థితి. దీంతో లక్ష్మణ్ గత నెల రోజులుగా ఓ చెట్టుకింద ఎండక, వాననక, రేయనక, పగలనక ఓ యాచకుడిలా కాలం వెల్లదీయాల్సిన దుస్థితి దాపురించింది. లక్ష్మణ్‌కు తన గ్రామంలో భార్య, భరణి, జగదీష్, బాలా ముగ్గురు కొడుకులు కూడా ఉన్నట్లు చెబుతుండటం గమనార్హం. గతంలో ఐజర్ సంస్థలో నిర్మాణాలు చేపడుతున్న కార్మికులు అస్వస్థతకు గురయ్యారు.

వలస చట్టాలేం చేస్తున్నాయి..?

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇండస్ట్రీయల్ కారిడార్ గా దినదినాభివద్ధి చెందుతోంది. రేణిగుంట, శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల పరిధిలో వందలాది పరిశ్రమలు, క్వారీలు, క్రషర్లు, ఇటుక బట్టీల్లో వేలాది మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. జిల్లాల పునర్వ్యవస్తీకరణ అనంతరం ఏర్పడ్డ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి పారిశ్రామికవాడ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో

గాలికొదిలేస్తున్న కాంట్రాక్టర్లు పట్టించుకోని అధికారులు

ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో ఫార్మ, స్టీల్ పరిశ్రమలతో పాటు, భవన, ఇటుక బట్టీలు, క్వారీలు, క్రషర్లలో ఎక్కువశాతం ఒరిస్సా, కలకత్తా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది వలస కార్మికులు పొట్టకూటి కోసం పరిశ్రమల్లో కార్మికులుగా పని చేస్తున్నారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో కూడా వందలమంది వలస కార్మికులు పనిచేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కార్మిక శాఖ అధికారులు వలస కార్మిక చట్టాన్ని అనుసరించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో వలస కార్మిక చట్టం అమలు జరగలేదు. వలస కార్మికులు ఎంతమంది, ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు.? ఎక్కడ నివాసముంటున్నారు.? వారికి జీతం ఎంత ఇస్తున్నారు..? తదితర వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు పరిశ్రమల్లో ఇలాంటి తరహా ఘటనలు చాలా జరిగాయనీ, అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై చనిపోయిన వారి కుటుంబాలకు పదో పరకో ఇచ్చి రాజీ చేసేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అసలు వలస కార్మికుల ప్రాణాలకు విలువే లేదన్నట్లు ఇక్కడి అధికారులు, కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

అధికారిక కార్యక్రమాల్లో పార్టీ ప్రచారాలు ఎందుకు?

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- శాంతిపురం: అధికారిక కార్యక్రమాల్లో పార్టీ ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ప్రశ్నించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం కుప్పం అంబికా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప వైసిపి ఎన్నికల ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎంతమంది మద్దతు పలుకుతారని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల సమావేశంలో అడగడాన్ని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ఎలక్షన్ కమిషన్, జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు ఆయన తెలిపారు. అధికారిక కార్యక్రమాలకు టిడిపికి చెందిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. టిడిపి నేతలు విశ్వనాథ నాయుడు, మాజీ ఎంపీపీ ఉదయ్ కుమార్, ఆర్ఎస్ మణి, పెద్దన్న పివి నాగరాజు, ఎయంసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారాన్ని అడ్డుకున్న అధికార పార్టీ

వన్ టౌన్ సిఐతో చర్చిస్తున్న తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: శంఖారావం సూపర్ సిక్స్ పథకాలు చిత్తూరు నగర 10వ డివిజన్లో ప్రచారం చేస్తున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ప్రచారం చేయకూడదని అడ్డుపడ్డారు. ఈ సంఘటనతో ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిఐ సంఘటనా స్థలానికి వచ్చి తెలుగుదేశం పార్టీ నాయకులని అదుపులోకి తీసుకున్నారు. ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ పథకాలు ప్రచారం చేస్తున్న సందర్భంగా ఇలాగా వైసిపి నాయకులు పోలీస్ వ్యవస్థతో కలిసి టిడిపి నాయకులను దౌర్జన్యంగా అదుపులో తీసుకుని కేసులు పెట్టడం పద్ధతి కాదని తెలుగుదేశం నాయకులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి

ప్రజాశక్తి- కుప్పం: స్థానిక కొత్తపేట, బాషా వీధిలో బుధవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేయబోతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కన్నన్, మునిరత్నం, మనోహర్, సురేష్, గోపినాథ్, సత్యేంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: తమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కుప్పం నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడినే శాసనసభ్యుడిగా ఎన్నుకోవాలని రామకుప్పం మాజీ ఎంపీపీ అంజనేయ రెడ్డి కోరారు. బుధవారం కుప్పంలో చంద్రబాబు గెలిపించాలని కోరుతూ ఇంటింటికి టిడిపి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. విజయ్ రెడ్డి, సుబ్రీ, బాలు, సతీష్, అవినాష్, ఆదిల్, అమర్, మంజునాథ్, వెంకటరమణ, శంకర్, శ్రీనివాసులు, పద్మమ్మ పాల్గొన్నారు.

జయహో బిసి సభ విజయవంతం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా గుడిపాల మండలం వసంతాపురంలో నిర్వహించిన జయహో బీసీ సభ విజయవంతమైందని తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తాను స్థానికుడు కాదని చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. చిత్తూరులో పుట్టిపెరిగిన తాను వ్యాపార రీత్యా బెంగళూరుకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. చిత్తూరు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. బీసీలకు రాజకీయ గుర్తింపు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ వెంట బీసీలు ఎప్పుడు అండగా ఉంటున్న విషయాన్ని గుర్తు చేశారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- గుడిపల్లి: స్థానిక ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య డివి.శ్రావణ్‌కుమార్ విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.యశోద, పీవో డాక్టర్ జి.శైలమ్మ, డాక్టర్ టి.శోభాదేవి, డాక్టర్ బి.కళావతి డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: స్థానిక పీవీకేఎన్ గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ జ్యోతి ఆధ్వర్యంలో మొదటిసారి ఓటు వేసే విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటు వేసేలా ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేసే పద్ధతిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌డాక్టర్ పి.భానుప్రకాష్ వివరించారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ కలిసి బుధవారం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లిడాక్టర్ బి.అన్నపూర్ణ శారదలి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమికహక్కు అని ప్రతి ఒక్కరు ఓటు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలియజేశారు.

సంక్షేమ ఫలాలు కచ్చితంగా అందజేయాలి : ఎంపీపీ

ప్రజాశక్తి - సోమల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాలంటీర్లు తమ పరిధిలోని అన్ని కుటుంబాలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఈశ్వరయ్య కోరారు. బుధవారం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని సచివాలయంలో వాలంటీర్లతో సర్పంచ్ బాషా మసూద్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేస్తుందని అంతేకాకుండా మరి ఎన్నో పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటానని వీటన్నిటిని వాలంటీర్లు ప్రతి కుటుంబానికి అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరయ్య

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎంఈఓ

ప్రజాశక్తి- సోమల: రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి బాగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎంఈఓ శివరత్నమ్మ కోరారు. బుధవారం మండల కేంద్రమైన సోమలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు జ్యోతీశ్వరుడు, హరినాథ్, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధించాలి: హెచ్ఎం విశ్వనాథయ్య

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విశ్వనాథయ్య మాట్లాడుతూ విద్యార్థులు 10 పరీక్షలో బాగా చదివి మంచి మార్కులు సాధించి స్కూల్‌కి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఎంఈవో సాయిలీ, సుబ్రమణ్యం, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎస్. ఖాదర్ సాహెబ్, సిఆర్‌సిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11 నుంచి 'ఇన్స్పైర్ మనక్ ప్రాజెక్ట్ కాంపిటిషన్స్'

ప్రజాశక్తి- గంగవరం

విద్యార్థులలోని సృజనాత్మకత, శాస్త్రీయ పరిశీలనాశక్తి, వినూత్న ఆలోచన ఒక సమస్యకు పరిష్కారం చూపిస్తుందని, దీనికి వేదికే ఇన్స్పైర్ మనక్ ప్రాజెక్ట్ కాంపిటీషన్స్ అని డివైఇఓ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక జెడ్‌పి హైస్కూల్‌లో డీఈవో దేవరాజులు ఆధ్వర్యంలో డివైఈవో, ఎంఈవోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డివైఈవో మాట్లాడుతూ మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రస్థాయి- ఇన్స్పైర్ మానక్ ప్రాజెక్ట్ కాంపిటీషన్స్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఈవో సూచించారు. అనంతరం డిఎస్ఓ రమణ 26 కమిటీలను ఏర్పాటు చేసి నిర్వహించాల్సిన విధులు గురించి వివరించారు. 11వ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు రాష్ట్ర అధికారులతోపాటు ఢిల్లీ నుంచి అబ్జర్వర్లు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నుంచి పాల్గొంటారని తెలిపారు. వీరికి అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీవైఈవో చంద్రశేఖర్

బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్ళలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం :

అమరనాథరెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు

తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తామన్నారు. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి వారి హక్కులు కాపాడుతామని, బీసీ సబ్ ప్లాన్ ద్వారా రానున్న ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గుడిపాల ఎంపిడిఓ, ఏవోలకు నోటీసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ నుండి గుడిపాల ఎంపిడివో, ఏవోలకు నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 7వ తేదీ హాజరు కావాల్సిందిగా ఆ నోటీస్‌లో పేర్కొన్నారు. గుడిపాల మండలంలోని పాపిశెట్టిపల్లి కాలనీకి చెందిన నంబిక్ రాజ్ సమాచార హక్కు చట్టం కింద సమాచారం కావల్సిందిగా 8 సెప్టెంబర్ 2023న దరఖాస్తు చేసుకున్నాడు. సరైన కాలవ్యవధిలో సమాచారం ఇవ్వకపోవడంతో అప్పిలేట్ అథారిటీకి అప్పీల్ చేసుకున్నాడు. అక్కడ నుండి సరైన సమచారం రాకపోవడంతో కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవడంతో వారి నుండి పౌర సమాచార అధికారి అయిన గుడిపాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అప్పిలేట్ అథారిటీ అధికారి అయిన గుడిపాల ఎంపిడిఓకి నోటీస్ రావడం జరిగింది.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి- గంగవరం: మండలంలో గురువారం 7వ తేదీన ఎమ్మెల్యే పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటే గౌడ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని ఎంపిడిఓ మధుసూధన్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మల్లేరు, కలగటూరు, కల్లుపల్లి, మేలుమాయి, డ్రైవర్స్ కాలనీ, మారేడుపల్లి, గండపల్లి, జీడిమకన్నపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా నీలావతి

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం డిప్యూటీ తహశీల్దార్‌గా నీలావతి బుధవారం పదవీ బాధ్యతలు చేట్టారు. గతంలో పుత్తూరులో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై కార్వేటినగరంలో ఆర్ఎస్ డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డీటీగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపతి పదవీ విరమణ పొందడంతో ఆర్ఎస్ డీటీగా విధులు నిర్వహిస్తున్న నీలావతి బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నీలావతి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలను పరిష్కస్తానని తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ పుష్పకుమారి, రెవెన్యూ సిబ్బంది నీలావతిని ఘనంగా సన్మానించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్టి

స్వామివారిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల పరిధిలోని సురేంద్రనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీవరద వెంకటేశ్వర స్వామి ఆలయఆవరణంలో బుధవారం ధ్వజస్థంభ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీదేవీ, భూదేవి సమేత శ్రీవరదవేంకటేశ్వర స్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి పాల్గొన్న స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేద మంత్రాలతో మంత్రికి ఆశీర్వచనలు అందించారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయంలో 2024- 25 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఏపీఆర్ఎస్ కమ్మనపల్లి ప్రిన్సిపాల్ ఈ.శోభ తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టులను జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజ్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పాఠశాల ప్రవేశం కొరకు ఐదో తరగతి 80 సీట్లు, 6,8 తరగతిలో ఉన్న ఖాళీలను బట్టి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 25న ఏపీఆర్ఎస్ క్యాట్ ప్రవేశపరీక్షలు జిల్లా ప్రధాన కేంద్రంలో ఉంటుందని ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్ ద్వారా ఈనెల 31వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చు అని వారు తెలిపారు

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
E.P.No: 86/2022
O.S.No: 617/2018

Between
Smt. Y.Kedavari ...D.Hr/Plaintiff.
And
1.V.L.N.Manjula
2.M.Nagarajaiah ...J.Drs./Defendants.

NOTICE TO THE JUDGEMENT DEBTORS/ DEFENDANTS

To
1.V.L.N.Manjula W/o M.Nagarajaiah. Government Teacher.
2.M.Nagarajaiah S/o M.Rajanna. Vidyavihar School Correspondent. C.B.Road in Greamspet, Chittoor.
Both are residents of D.No: 15-2810/1, Bharath Nagar,Greamspet, Chittoor town & Dist,

Madam/Sir, Please take notice that the above Execution Petition was filed against both you for sale of your E.P. schedule properties in recovery of the E.P. amount and the said matter is posted to **18-03-2024** for your appearance. Please be present on **18-03-2024 at 10.30 A.M** before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.

Sd/- V.LOKANADHA NAIDU
Advocate for Decree Holder
Place: Chittoor, Date : 06-03-2024

సంక్షిప్త వార్తలు

'సింహగర్జన' కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి- సోమల: వికలాంగుల సింహగర్జన మార్చి 9వ తేదీ గుంటూరులో జరగనున్నదని, ఈ కార్యక్రమం విజయవంతం కోసం వికలాంగులు వేలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక ప్రతిభావంతులతో కలిసి వికలాంగుల సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో సింహగర్జన నిర్వహించనున్నారని సభను విజయవంతం చేయాలనికోరారు. మండల అధ్యక్షులు ప్రభుకుమార్, మండల అధ్యక్షులు ప్రకాష్, వెంకటరామయ్య, మణి, నాగేంద్ర, నారాయణ, రమణ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మహాశివరాత్రి పురస్కరించుకుని బుధవారం మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉభయ దారులుగా గోమతి స్పిన్నర్స్ యాజమాన్యం వ్యవహరించారు. సాయంత్రం హంస వాహనంపై శివపార్వతులు గ్రామంలో ఊరేగించారు. ఆలయ ఈవో మునిరాజులు, అర్చకులు కరణం, సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రమణ ప్రసాద్ రెడ్డికు జెడ్‌పి చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి - వెదురుకుప్పం: ఇటీవల అనారోగ్యంతో బెంగుళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన ఎస్ఆర్ పురం మండలంలోని మంగుంట గ్రామానికి చెందిన జడ్పీటీసీ రమణ ప్రసాద్ రెడ్డిని చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరామర్శించారు. బుధవారం రమణ ప్రసాద్ రెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయన్ను పరామర్శించి ఆరోగ్యం పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యవంతులై ప్రజా క్షేత్రంలోకి అడుగు పెట్టాలని చెప్పారు.

'భరత్‌ను ఆదరించండి'

ప్రజాశక్తి - రామకుప్పం: మేజర్ గ్రామ పంచాయతీలోని కోట్లగురు, కెంపసముద్రం, వెంకటాపురం గ్రామాల్లో ఎమ్మెల్సీ భరత్ సతీమణి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపి కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. దివంగత నేత చంద్రమౌళి నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆయన మరణానంతరం ఆయన తనయుడు భరత్ కూడా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారచర్యలు చూపుతున్నారన్నారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం నేతలు బాబు రెడ్డి, చంద్రారెడ్డి, కేశవరెడ్డి, యశ్వంత్ రెడ్డి, నారాయణస్వామి, రవి, కిట్టప్ప పాల్గొన్నారు.

రూ.10లక్షలు విరాళం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని బేలుపల్లి క్రాస్ వద్ద శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి మహాద్వారం నిర్మాణంకు బేలుపల్లి పంచాయతీ బురిశెట్టిపల్లికి చెందిన గుర్రాలగాళ్ల గౌరమ్మ వారి కుమారుడు (ఆర్మీ) లేట్ కాంతరాజు జ్ఞాపకార్థం రూ.10లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మహాద్వారా నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గౌరమ్మ కుటుంబ సభ్యులు సుబ్రమణ్యం, పరిరక్షణ సమితి అధ్యక్షులు బాలరాజు శెట్టి, కార్యదర్శి కరమల గిరిధర మూర్తి, రామచంద్ర నాయుడు, పిడుగు రమణ, పళణి పాల్గొన్నారు.

మేదవాడ రాఘవకు ఘనసన్మానం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్‌ను అఖండ మెజారిటతో గెలిపించుకొనే దిశగా ముందుకు వెళ్లాలని మండల అధ్యక్షులు శోభన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్వేటినగరం మండల ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన మేదవాడ రాఘవను బుధవార పార్టీ కార్యాలయంలో మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై తదితరులు ఘనంగా సన్మానించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలోని కోట్లగురు గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో వైద్యచికిత్సలు పొందారు. ఇతను నిరుపేద కుటుంబం కావడంతో సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో లక్షా యాభై వేల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా మంజూరు కావడంతో చెక్కును ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ బాధిత కుటుంబానికి అందజేశారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, కేశవరెడ్డి, శ్రీరామప్ప, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

టిటిడి హెల్త్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుమలలో హెల్త్ విభాగంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ దాదాపు 20సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న 300 మంది కార్మికులను అకారణంగా తొలగించడం అన్యాయం అన్నారు. కొత్తగా టెండర్ దక్కించుకున్న డస్టర్ కంపెనీ, పిఎన్ఎస్ కంపెనీ, చైతన్య జ్యోతి కంపెనీలు గతంలో పని చేస్తున్న కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకారణంగా కార్మికుల కడుపులు కొట్టడం మంచిది కాదన్నారు. ఎం మాధవ్, ఏ రాధాకష్ణ, పి రమేష్ బాబు, తంజావూరు మురళి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం రఘు, సిద్దు, ప్రభాకర్ పాల్గొన్నారు.

రేపు ముక్కంటి క్షేత్రంలో మహాశివరాత్రి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసంగా పేరు గాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

రవాణా సౌకర్యం ఇలా..

తిరుపతి నగరానికి శ్రీకాళహస్తి 38కి.మీ. దూరంలో ఉంది. తిరుపతి బస్టాండు నుంచి ప్రతి ఐదు నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఉంది. అదేవిధంగా నెల్లూరు నుంచి నాయుడుపేట మీదుగా శ్రీకాళహస్తికి రావచ్చు. నాయుడుపేటకు 28 కి.మీ. దూరంలో శ్రీకాళహస్తి ఉంది. ఈ మార్గంలోనూ బస్సు సౌకర్యాలు బాగానే ఉన్నాయి. ఇక చెన్నై నుంచి తడ మీదుగా శ్రీకాళహస్తికి రావాలంటే సుమారు 120 కి.మీ. దూరం ఉంటుంది.

హంస, యాళి వాహనంపై ఆదిదంపతుల పురవిహారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం ఉదయం గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి బంగారు హంస వాహనం పైనా... జ్ఞానప్రసూనాంబ అమ్మవారు బంగారు యాళి వాహనం పైనా పురవీధుల్లో ఊరేగారు. మూషిక వాహనంపై వినాయక స్వామి, చప్పరాలపై శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప వీరిని అనుసరించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No.611 of 2018

Betwen
N.G.Doraswamy & another ....Plaintiffs
And
1) R.Malathi and 3 others ....Defendants

SUIT SUMMONS TO 4TH DEFENDANT

Rosamma. B, Widow of S.Bhupal, aged about 50 years, residing at # 4-1923, Durga Nagar Colony, Greamspet Post,Chittoor

WHERE AS the plaintiffs have instituted a suit against you for the plaintiffs mentioned releif, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all the material questions relating to the suit on **2nd day of April,2024 at 10-30 A.M** and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence.

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

By oder of the Court

Sd/- K.MASTAN VALI & M.B.HEMACHANDRA
Advocates for Plaintiffs

IN COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDCIAL 1st CLASS MAGISTRATE, PUTTUR
O.S. No. 139/2017

BETWEEN
Bodi Reddy Amaranath Reddy and another **...PLAINTIFFS**
AND
Bodi Reddy Siva Sankar Reddy and others **...DEFENDANTS**

SUMMONS TO DEFENDANT NO. 3

D3: Bodi Reddy Eragama Reddy S/o Bodi Reddy Siva Sankar Reddy, Hindu, aged about 23 years, Student, Chenchu gudi village, Thirumallaiah Palli Post, Vedurukuppam Mandal, Chittoor Dist., **...Defendants No.3**

Please take summons that, the above case was filed by the plaintiffs as against you and some others for partition in the above court and the same is posted on: 13.03.2024. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.

Hg date: 13.03 2024

G. Raja Reddy, B.Com, LL.B.
P. Kumarvel, B.com, L.L.B,
Advocates
Puttur

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లయింట్ అయిన డాక్టర్ సి.ఆర్. రేష్మా D/o ఎస్. పెద్దారెడ్డి, ఆదోని వారు యూనియన్ బ్యాంక్, ఆదోని బ్రాంచ్ వారిని క్రింది షెడ్యూలు ఆస్థి పై రుణము కొరకు సంప్రదించి యున్నారు. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్థి పై ఎవరికైనను ఆక్షేపణలుయున్న యెడల ఈ క్రింది మొబైల్ నెంబరుకుగాని, అడ్రసుకు గాని ఈ ప్రకటన వెలువడిన 07 రోజుల లోపల తెలుపవలయును. అట్లు ఏ ఆక్షేపణలు రాని యెడల, ఈ ఆస్థిపై ఏ విధమైనటువంటి ఆక్షేపణలు లేవు అని నా క్లయింట్ రుణము ప్రాసెస్ చేయించుకోగలరు.

షెడ్యూలు

చిత్తూరు డిస్ట్రిక్టు - చిత్తూరు సబ్-డిస్ట్రిక్టు - చిత్తూరు జిల్లా పరిషత్ - చిత్తూరు మండలం చిత్తూరు మునిసిపాలిటి - నెం.72 చిత్తూరు గ్రామం లెక్క దాఖలా పుంజ సర్వే నెం.631 విస్తీర్ణం ఎ.1.79 సెంట్లు గల భూమిలో 1/2వ భాగములో యుండు ప్లాట్ నెం. 13 గా గల ఇంటి ఖాళీ జాగాకు చెక్కు బంది కొలతల వివరం.

తూర్పు : ప్లాట్ నెం.15 జాగా
పడమర : 25 అడుగులు వెడల్పు గల రోడ్డు
ఉత్తరం : ప్లాట్ నెం.12 జాగా
దక్షిణం : ప్లాట్ నెం.14 జాగా

ఈ మధ్య తూర్పు పడమర 50 అడుగులు లేక 15.25 మీటర్లు ఉత్తర దక్షిణ 60 అడుగులు లేక 18.30 మీటర్లు ఈ కొలతల మధ్య 3000 చ.అడుగులు లేక 333.33 చ.గజములు గల జాగా పూరా.

Smt. S. Bala Triveni, B.Sc., B.L.,
Office : D.No.21-2-15-19A,
S.K.D. Colony, 6th Road, Adoni.
Cell : 9246577201